సమస్యలను తక్షణమే పరిష్కరిస్తా

కేఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, ఫిబ్రవరి 4: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కేఎస్ఆర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అపార్ట్‌మెంట్స్ ప్రజలతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి అపార్ట్‌మెంట్స్ ప్రజలు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు . ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్స్ వాసులు మాంజీరా తాగు నీటి సమస్యలను తీర్చాలని, బిల్డర్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గాంధీ సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతానని అన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 100కు కాని తన దృష్టికి కాని తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హఫీజ్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, అపార్ట్‌మెంట్ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ వాసులు ఉన్నారు.

ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కింది కుంటకు మహర్దశ తీసుకొస్తాం

మియాపూర్, ఫిబ్రవరి 4 : కింది కుంట చెరువు కబ్జాకు గురి కాకుండా ఇప్పటికే పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ పార్కు సుందరీకరణతో మహర్దశ తీసుకువస్తామన్నారు. కింది కుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని ఆదివారం ఆయన నివాసంలో కలిశారు. వాకింగ్ ట్రాక్‌ను పటిష్ట పరిచాలని, ఇతర పురోగతిపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శివాలయం, నల్లపోచమ్మ దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

శివాలయం, నల్లపోచమ్మ దేవస్థానం నూతన కమిటీని అభినందిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్,ఫిబ్రవరి 4: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్‌గృహకల్ప సముదాయంలోని శివాలయం, నల్లపోచమ్మ దేవస్థానం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దేవస్థానం కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పితాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా లక్ష్మన్, రాంచందర్‌నాయక్, సంయుక్త కార్యదర్శులుగా వి.దశరథ్, కోశాధికారిగా ఎం.వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా దాలి నాయుడు, నర్మద, హైమావతి, సరిత, రామోజీరావు, సన్ని, సరస్వతి, భిక్షపతి, వెంకటేశ్, ముత్యాలు, మంజుల, హిమామి, అద్దంకి శ్రీను, నాగభూషణం, ప్రభాకర్‌రెడ్డి, ఆటో శ్రీను, శివ, నర్సింగరావు, పల్లెశ్రీను, బుజ్జి, రాణిలను ఎన్నుకున్నారు.

డ్రైనేజీ మరమ్మతుల పరిశీలన

మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత విభాగంతో తక్షణ మరమ్మతులను చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యలకు తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.

- మియాపూర్, ఫిబ్రవరి 4

అడ్డంకులు సృష్టించవద్దు..

కుల గణనపై కేంద్ర ప్రభుత్వ వైఖరీకి నిరసనగా జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జర్రిపోతుల పరశురాం, సంపత్, దీపక్‌లు ఢిల్లీలోని ఆంధ్ర తెలంగాణ భవనంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి అడ్డంకులు సృష్టించవద్దని, బీసీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కుల గణనకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనిపక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

- శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4

ఆలివ్ డెంటల్ వరల్డ్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలివ్ డెంటల్ వరల్డ్ దవాఖానను ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు జగిని వెంకన్న, ఆదిత్యా జగిని, పూజ సాయి జగిని, అర్జున్, శ్రీనివాస్, యుగంధర్, కల్వ ఉదయ్ కుమార్, సుధాకర్ ఉన్నారు.

- మాదాపూర్, ఫిబ్రవరి 4

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

అమీర్‌పేట్, ఫిబ్రవరి 4 : శ్రీ వల్లభ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం అమీర్‌పేట్‌లోని జీహెచ్ ఎంసీ మైదానంలో వైభవంగా నిర్వహించారు. అమీర్‌పేట్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను సన్మానించారు. సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు, నిర్వాహకులు సింగారపు శ్రీనివాస్‌గుప్తా, ప్రవీణ్, బాలాజీ, కటకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో ఆర్యవైశ్యులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కల్యాణంలో పాల్గొన్న తలసానికి ఆశీస్సులందజేస్తున్న అర్చకులు

యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో

ఎమ్మెల్యే కృష్ణారావు పూజలు

యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పూజల్లో ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 4 : యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబూరావు, తూము శ్రవణ్‌కుమార్ లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు వేదపండితలు ఆశీర్వచనాలు అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

బాలానగర్ కెమికల్ కంపెనీలో అగ్నిప్రమాదం

బాలానగర్, ఫిబ్రవరి 4 : బాలానగర్ పారిశ్రామికవాడలోని ఓ కెమికల్ కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. బాలానగర్ సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియాలోని శ్రీనివాస్‌కు చెందిన అజాక్సీ ల్యాబ్స్ కెమికల్ కంపెనీలో ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా అగ్ని ప్రమాదం సంభంవించింది. ఆదివారం సెలవుదినం కావండతో కార్మికులు హాజరుకాకపోవడం వలన ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో కంపెనీ ప్రతినిధి సత్యనారాయణ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

క్యాన్సర్ నివారణకు ముందుస్తు జాగ్రత్తలే మేలు

కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాల ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీలు విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, ప్రశాంత్‌రెడ్డి, అపర్ణరావు, సీఈవో యోబు, డాక్టర్లు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 4 : సమాజంలో క్యాన్సర్‌ను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ముందుస్తుగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని రాందేవ్‌రావు వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీ విక్రమ్‌దేవ్‌రావు అన్నారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాల ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు చేపట్టిన 5కే రన్ ర్యాలీని వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీలు విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, ప్రశాంత్‌రెడ్డి, అపర్ణరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్యాన్సర్ నివారణలో భాగంగా రాందేవ్‌రావు వైద్యశాలలో మహిళలకు సర్వైకల్ వ్యాక్సిన్‌ను తక్కువ ధరకు అందించడం జరుగుతుందన్నారు. దత్తత తీసుకున్న 8 ప్రభుత్వ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఉచితంగా వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈవో యోబు, డాక్టరు, సిబ్బంది ఉన్నారు.

దత్తాత్రేయుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

గాణగాపూర్‌లోని శ్రీక్షేత్ర దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు తదితరులు

దుండిగల్, ఫిబ్రవరి 4: కర్ణాటక రాష్ట్రం, గాణగాపూర్‌లోని శ్రీక్షేత్ర దత్తాత్రేయ స్వామి వారిని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్నవారిలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తనను కలిసిన యువజన సంఘం నేతలతో సమావేశమైన కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్,ఫిబ్రవరి 4: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. నియోజకవర్గంతో పాటు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలు/బస్తీలకు చెందిన యువజనసంఘాలు, సంక్షేమసంఘాల నేతలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద ఆదివారం మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరాతూ వినతిపత్రాలు అందజేశారు.

కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొండాపూర్, ఫిబ్రవరి 4 : కొండాపూర్ డివిజన్ పరిధి శ్రీనివాసనగర్‌లోని శారదా హైస్కూల్ ఆవరణలో ఆదివారం స్టార్ దవాఖాన సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో ఉచితంగా రక్త పోటు, చక్కెర వ్యాధి, కంటి, దంత, ఈసీజీ, బీఎండీ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల అనంతరం దవాఖాన వైద్యులు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తహ జబీన్ తగు సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుమన్, డాక్టర్ తేజస్వి, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట 23, వంకాయ 18, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 40, క్యాబేజి 21, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 20, దొండ 43, చిక్కుడు 40, గోరుచిక్కుడు 50, బీట్ రూట్ 19, క్యాప్సికం 60, ఆలుగడ్డ 25, కీరా 25, దోసకాయ 18, సొరకాయ 11, పొట్లకాయ (1) 13, కందగడ్డ 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, చింతకాయ 45, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 57, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 23, గుమ్మడికాయ 23, నిమ్మకాయలు(12) 32 నుంచి 36, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 47, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 400, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి.

ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ

జీడిమెట్ల,ఫిబ్రవరి4: బార్బర్‌షాపు ముందు నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తితో బార్బర్‌షాప్ వ్యక్తి అకారణంగా దూషించడంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షనకు దిగడంతో ఓ వ్యక్తి తలకు గాయాలయ్యాయి. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సురేందర్‌రెడ్డి గార్డెన్ సమీపంలో ఓ బార్బర్ షాప్ ముందు ఉన్న రోడ్డులో జలమండలి సిబ్బంది డ్రైనేజీ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో జీడిమెట్ల పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ అనే వ్యక్తి బార్బర్ షాప్ ముందు నడుచుకుంటూ వెళ్లాడు. బార్బర్ షాప్ నిర్వాహకుడు శ్రీను తన షాప్ ముందు నుంచే నడుచుకుంటూ వెళ్లాలా అంటూ దురుసుగా మాట్లాడడంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షనకు దారితీసింది. బార్బర్ షాప్ నిర్వాహకుడు శీనును కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్ నెట్టివేయడంతో షాప్‌కు ఉన్న గ్లాసుకు తల భాగం తగిలి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికంగా ఉన్న దవాఖానకు తరలించారు. కాగా బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అవంతినగర్‌తోట సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

అల్లాపూర్,ఫిబ్రవరి4: మోతీనగర్ పరిధి అవంతినగర్ తోట సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో సమీప అభ్యర్థి గోపాల్‌చౌదరిపై 16 ఓట్ల మెజార్టీతో అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు విజయం సాధించాడు. మొత్తం 332 ఓట్లు ఉండగా ఇద్దరు అభ్యర్థులు సంక్షేమ సంఘం అధ్యక్షపదవికి పోటిపడ్డారు. గోపాల్ చౌదరికు 157 ఓట్లు పోలవ్వగా, 173ఓట్లు వెంకటేశ్వర్లుకు వచ్చాయి, 2 ఓటు చెల్లలేదు. ఈ మేరకు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లుకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఉచితవైద్యం అభినందనీయం

వైద్యశిబిరంలో నిర్వాహకులు, స్థానిక నేతలు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి4: పేదలకు ఉపయోగపడేలా ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని పలువురు అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం చింతల్‌కు చెందిన పారమితహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. హాజరైనవారికి వైద్యనిపుణులు పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు అందజేశారు. సీజనల్, జీవనశైలి వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులు ఆహారం, ఆరోగ్య పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది సేవలు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్యులు అవీన, శ్రావణి, వివేకానందయూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్గాలక్ష్మీనాథ్, తిమ్మయ్య, భిక్షపతి, నరసింహ, రాజు, వంశీకృష్ణ, అప్పారావు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

అల్లాపూర్ డివిజన్ పరిధి శ్రీవివేకానందనగర్‌లోని శ్రీసాయి చైతన్య స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిందండ్రులకు వారి పిల్లలచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వాదం కోరుతూ ప్రతి యేట ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ఆయన తెలిపారు.

- అల్లాపూర్, ఫిబ్రవరి 4

మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో – గాంధీ బుణాకర్ మేళాకు ఆదివారం సెలవుదినం కావడంతో సందర్శకులు పోటెత్తారు. మేళాలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో నృత్యాంజలి స్కూల్ ఆఫ్ డాన్స్ గురువులు శృతి కిరణ్ శిష్య బృందం భరతనాట్య నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పలువురు ప్రముఖులు హాజరై నృత్య ప్రదర్శనలను తిలకించి, కళాకారులను అభినందించారు.

- కొండాపూర్, ఫిబ్రవరి 4

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

MALLA REDDY NARAYANA MULTISPECIALITY HOSPITAL

గుప్పెడంత గుండె ఆరోగ్యానికి కొండంత భరోసా - మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్‌లో కొత్త క్యాథ్ ల్యాబ్



శుభారంభం నేడే!

అత్యాధునిక సాంకేతిక జిస్పత్యంతో అన్నివిధాలా అత్యుత్తమమైన

క్యాథ్ ల్యాబ్

ప్రారంభం : 5 ఫిబ్రవరి, 2024 సోమవారం

ముఖ్య అతిది

శ్రీ సిహెచ్. మల్లారెడ్డిగారు

గౌ. శాసనసభ్యులు, (మేడ్చల్- మల్కాజ్‌గిరి)

ఛైర్మన్ అండ్ ఫౌండర్, మల్లారెడ్డి హెల్త్ సిటీ

గౌరవ అతిథి

కుమారి ఈషా సింగ్ గారు

జాతీయ ఒలింపిక్ షూటర్ - 2023 'అర్జున' పురస్కార గ్రహీత

ఆహ్వానించువారు

డా. సిహెచ్. ప్రీతి రెడ్డి
డైరెక్టర్, మల్లారెడ్డి హెల్త్ సిటీ

డా. సిహెచ్. భద్రారెడ్డి
ఛైర్మన్, మల్లారెడ్డి హెల్త్ సిటీ